# పతివ్రత

అసూర్యశ్రీ




నాతోపాటు సాగినకాలం, నాకంటె ధీమాగా, నిర్లక్ష్యంగా నడుస్తూ తొమ్మిదైదుల సంవత్సరాల్ని నాగతంలో పూడ్చిపెట్టింది!

నా గతం నా అనుభవం. నా అనుభవం నా జీవితం!

జీవనపథంలోని మజిలీలలో – మలుపులలో, ఎన్నో సన్నివేశాలు, సంఘటనలు ఉండవచ్చు!

చైతన్యం–జడత్వం; మమత–కలత; మోదం – ఖేదం; ద్వేషం – మోహం... –ఇంకెన్నో మాటలలో యిమడని భావబంధా లుండవచ్చు.

ఇవన్నీ బలహీనమైనవి. కనుకనే, చీకటి వెలుగుల మగ్గంలో పడుగుపేకలుగా అమరి–గతానికి పరదాగా మిగిలిపోతాయి!

అంతో యింతో అంతరంతో, అందరికీ, సామాన్యసాధనకే అందివస్తుంది జీవితం! దానికంతకంటే ప్రత్యేకత యివ్వలేను

నా దృష్టిలో శాశ్వతమైనది బలమైనది కాలమొక్కటే! అది దొర్లిపోతూనే ఉంది పచ్చని ఆకులు పండుతున్నాయి! ఎండినఆకులు రాలుతున్నాయి!! మోడుల్నించి మొక్కలు మొలుస్తున్నాయి!!!

కాలగమనంలో మార్పులేదు, నాటినుంచి నేటివరకూ; ఈ క్షణంవరకూ!

వేలమందిని వారివారి మజిలీలకు మోసుకు పోతున్న రైలు ఒకమజిలీలో ఆగింది నేనున్న కంపార్టుమెంటులోంచి దిగేవాళ్లు దిగారు. మరెవరో యెక్కారు.

ఆ ఎక్కినవాళ్లలో చక్కటి చిన్నదొకటుంది!

'చూడ ముచ్చటగాఉంది!' అనుకున్నాను లోలోపల అంతకంటె ఆ పద్దెనిమిదేళ్ల ప్రాయపు పడుచు ప్రత్యేకతని చిత్రించుకో లేక పోయాను. ఓపికలేదు అనుభూతులకు లొంగలేను కూడా!!

ఆ జీవన క్షణాలు జారిపోయాయి! కాలం జారలాక్కుంది!! కాదు నేనే జారవిడుచుకున్నాను.

హైదరాబాదీయులు–లేదా ఆంధ్రులు నాకు చిత్రకారుడని బిరుదిచ్చారు. ఉత్తమ కథాకారుడని పైకెత్తారు!

అందుకు నేనంతగా పొంగిపోను

జీవితం నాకిచ్చిన బిరుదొకటుంది! 'ముదిరిపోయిన బ్రహ్మచారి!!'

'బ్రహ్మచారీ!' అని స్నేహితులుపిలిస్తే యేదో సంతోషంగానే ఉంటుంది 'ముదిరిపోయిన!' అనే విశేషణాన్ని, దానికి జతగా ఊహించు కున్నప్పుడు మాత్రం, అవ్యక్తమైన బాధతో కృంగిపోతాను.

నామనసే అంగీకరించలేదా వాస్తవాన్ని!!

నా చైతన్యం సహించలేదా సత్యాన్ని!!

ఏం లాభం ..

ఎవరికోసమూ, దేనికోసమూ ఆగే అవసరంగానీ, జాలిమాపే అలవాటుగానీ లేదు కాలానికి!

నా ముఖాన అద్దముంది. బలమైన బుజువు భౌతికకాయం. అసమయంలోనే ఊడి, అక్కడక్కడ మిగిలి, ముప్పాతిక వంతు తెల్లబడిన వెంట్రుకలు!

'అవి నా మనసుకు ప్రతినిధులుకావు!

నా కోర్కెలకు నిదర్శనాలసలే కావు!!

నాకే తెలిసిన యీ విషయం, గతాన్ని తలపోసి కలత చెందేకంటె, యింకెందుకూ పనికిరాదన్న విషయం కూడా తెలుసు.

అందుకే జీవితంతో రాజీ!

నాతోనే నా రాజీ! నా ఆశలతోనే నా రాజీ! నా ఆశయాలతోనే రాజీ! జీవితంతోనే. ప్రతి చిన్న విరామానికీ రాజీ......

... రాజీ పడని బ్రతుకులుంటాయా అసలు? ఏమో .

ప్రయాణీకుల లోకాభి రామాయణం ఆసక్తిజనకంగా ఉంది నా స్వగతాలకు సేతువు వడేసి, సిగరెట్ వెలిగించాను

'కాలం వింతగా మారిపోతుందండీ! ఈ కాలపు పిల్లలు పెళ్ళిళ్లనే సరికి పరుగుళ్ళు తీరుగుతున్నారు గమనించారో లేదో!' అంటున్నాడు బిడ్డల తండ్రి కాబోలు ఒకాయన

'దేశాన్నుద్ధరించడానికేమో' కుటుంబ నియంత్రణనీ, తొందరగా పెళ్ళిళ్ళు చేసుకోవద్దనీ మంత్రులు సలహాలిస్తున్నారంటగా?'

ఆ మాత్రం ఉద్ధారణ కూడానా? పెళ్ళంటేనే భయపడుతున్నారుగానీ, పిల్లలు కనేందుకు వెనుకాడ్డం లేదయ్యా!''

'అదేమిటండీ!!'

అదేనండీ అంతుబట్టని కీలకం! కలి కాలం ముదురుతుంది గద!'

బాగానే సాగుతుంది ఆ పెద్ద మనుషుల సంభాషణ!

'వివాహం తప్పక చేసుకోవాలా?' నేటి యువలోకంలో తలెత్తే ముఖ్యమైన ప్రశ్న యిది!

కామ ప్రవృత్తి ఒక సహజాతం. ఆకలి లాంటి బలమైన ప్రేరేపణ. అంతేకాదు ఈ భావోద్రేకానికి, వయసు మీద, మనిషి మీద ఉన్న ప్రభావం, మరియేయితర వ్యసనానికీ లేదేమో! మరి, అంతబలమైన యీ ప్రవృత్తిని, సక్రమమైన మార్గంలో, నడిపించేందుకు మార్గమేమిటి?

సభ్య సమాజంలో, సర్వులూ సమ్మతించేట్లు, నీతివంతంగా సంతృప్తి పడాలంటే వివాహం తప్ప వేరే మార్గమేముంది?

వెర్రి తలలు వేసే నేటి యువకుల అభిరుచులలో గల ఆంతర్యమేమిటి? అంతర్గతమైన యేదో బలహీనత!

అదే నేటి సంఘపు సంస్కారంలోని గొప్ప లోపసూక్ష్మత!

స్త్రీలోకం కలలుగనే స్వేచ్ఛను భంగం చేస్తున్న అవాంతరంకూడా అదే!!

ఆత్మవిమర్శ చేసుకున్నట్లు నన్ను నేను ప్రశ్నించుకుంటే

వివాహం నిర్లక్ష్యంచేసి, నేను సాధించిందేమిటి? స్త్రీ సంబంధమైన వాంఛల పట్ల అతీతత్వం పొందగలిగానా? అలా అనుకుంటే, అది ఒట్టి భ్రమ!

ఆ క్షణాలు ఊరించాయి! ఆశలు మోసులెత్తేవి!! అనుభూతులు తల లెత్తాయి అన్నిటినీ కాలం కబళించింది! దానికి ఎరగాక మిగిలిందల్లా

పూరణకు సాధ్యంకాని కొరత...తల పోతలకు లొంగిరాని వెలితి!! అంతే మరి, నేను బ్రహ్మచారిగా యెందుకుండిపోయాను?

సంసారాన్ని పోషించలేననే భయంతోనా? నా ఊహలకు అనురూపమైన కన్నె దొరకకనా?—కాదు ఇవేవీ కారణాలుకాదు మరి ఎందుకు?

ఆ ప్రశ్నకు జవాబు నిర్దుష్టరూపంలో తయారుగా లేదు నాలో. .

వరంగల్ స్టేషను అది నా యెదురు సీటులో కూర్చున్నవారు దిగిపోయారు అక్కడ యెక్కిన కుటుంబం ఆ స్థలాన్నాక్రమించుకుంది.

దంపతులు—ముగ్గురు సంతానం!

పిల్లలు బాగా అల్లరిచేస్తున్నారు గోముగా 'అమ్మా!' అంటున్నారు. ప్రేమగా 'నాన్నా!' అంటున్నారు. ఆ అమ్మా నాన్నలు తమ సంతానం అడిగే యక్ష ప్రశ్నలకు ఓపిగ్గా సమాధానాలు చెబుతున్నారు. తినిపిస్తున్నారు. మురిపిస్తున్నారు, మురుస్తున్నారు.

దాంపత్యం — మాతృత్వం — ఈ అనుబంధంలో అంత సంతృప్తి ఉంది కాబోలు! 'సంసారం సాగరం!' ఇది సామాన్యంగా అందరూ అనేమాట. అయినా అందులోనికే దూకాలని ఉబలాటపడేవారు — అప్పటికే దూకి విలాసంగా జలకాలాడేవారూ — యీది యీది అలిసిపోయినవారు— తరుణోపాయం అన్వేషించేవారూ—ఇదే జీవితం—ఈ పరిధికి పరిమితమైనవే అన్ని సమస్యలూ—పరిష్కారాలూను!

—అని తెలుసుకున్నా, నేను మాత్రం ఒక ప్రేక్షకుడిగా ఒడ్డునే ఉండిపోయాను. దిగనివాడికి దానిలోని, 'లలి' యేమిటో 'చలి' యేమిటో యెలా తెలుస్తుంది?

ఊహకు సాన్నిహిత్యమంత స్పర్శ యెక్కడిది?

ఆ గృహిణి చేతిలో ఒక పుస్తకముంది.

'పతివ్రత' రచన: రాగిణీదేవి

'రాగిణీ!' భర్త పిలిచాడు ఆమె తలెత్తింది అంతవరకూ సరిగా ఆమెముఖం చూడలేదు

'రాగిణి . రాగిణీదేవి...రాగిణీదేవి!!'

ఎక్కడో . ఎప్పుడో...చూసినట్లు... యేదో చేసినట్లు . యేదో చేసినట్లు ఎక్కడ? ఎప్పుడు?...ఎవరు?...'

'నీ పుస్తకం చదివాను పతివ్రత అనగానే సీత, సావిత్రి, అనసూయ గుర్తుకువస్తారు మొదట. మరి, అహల్యను ఆదర్శంగా తీసుకున్నావు నీ ఉద్దేశ్యమేమిటో సరిగా బోధపడలేదు నాకు?' అన్నాడు భర్త.

ఆమెఏదో ఆలోచిస్తూ కాసేపు మౌనంగా ఉన్నది.

'స్త్రీని పుష్పంతో పోలుస్తారు. ప్రతి పురుషుడు తన స్త్రీ అనే పువ్వు, నలగక వాడక, నిర్మలమైన సౌరభాలు వెదజల్లుతూ అతిపవిత్రంగా ఉండాలని కోరుకుంటాడు. ఆనాడూ, యీనాడూ అంతే! బాగానే ఉంది అంతవరకు

అలాంటి స్త్రీని భార్యగా కోరే పురుషుడు, స్త్రీ లోకంపట్ల తనకెంత బాధ్యత ఉందో, ఆలోచించడు ఆలోచించగల్గినా ఆచరణలో మాత్రం బలహీనుడౌతున్నాడు.

అంటే స్త్రీని అర్థంచేసుకోగల ఆత్మజ్ఞత, నిగ్రహ సంస్కారం పురుషుడికిలేవు.

రావణాసురుడు మొదలయిన రాక్షసుల బారినుంచి తమ శీలాన్ని రక్షించుకునేందుకు, దైవికమైన శక్తులు సహాయపడ్డాయి సీతా మొదలయిన సతులకు

అహల్య అలాకాదు ఆమె ఎరుక లేకుండానే సంకల్పానికి వ్యతిరేకంగా శీలం హరించబడింది. అంతమాత్రంచేత ఆమె పతివ్రత కాదనగలమా?

మనసుకంటు యేపొరపాట్లు అంటని శరీర సంరక్షణమాత్రమే పాతివ్రత్యమౌతుందా? అదే నిజమైతే స్త్రీ శారీరకంగా, పురుషుని కంటె శక్తిగలద్దై

ఆ దంపతుల సంభాషణ సాగుతూనే ఉంది. నాకు మతి అయింది ఆమె ఎవరో! ఆమెను నేను చూశాను ఇలాంటి స్థలంలోనే, ఇలాంటి సమయంలోనే... చాలా కాలం క్రితం.

**ఫోల్డింగ్ 50 షాట్ పిస్టల్**


లైసెన్సు అక్కరలేదు. అమెరికన్ మోడల్. దొంగలు, క్రూరమృగముల నుండి రక్షించుకోండి. ఉల్లాస ప్రయాణాలు,యాత్రలు,నాటకాలకు వెళ్ళినప్పుడు




ఆటోమేటిక్ 50 షాట్లు పేల్చుటకుగాను తేలికైనది ఇందు నుండి వెలువడు చప్పుడు తుపాకి చప్పుడు మాదిరిగా వుండును. ధర 50 షాట్లు వెం 33 రు 13/50. జర్మన్ మోడల్ వెం 99 రు. 15/50 వి.పి.పి. చార్జీలు రు. 2/50 లెదర్ కేస్ రు.7/- అదనపుషాట్లు 100కి రు 5/-

GEM ARTS (WAPM 15)
P. Box 1325, Delhi 6

**ఏజెంట్లు కావలెను**



30% కమిషన్‌మీద ప్రఖ్యాత "ఎస్కార్" 3 బ్యాండ్,ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టరు విక్రయించుటకు ఏజెంట్లు కావలెను. ఉచిత షరతులకు, కేటలాగు ట్రాన్సిస్టర్‌కై నేడే వ్రాయండి.

JAPCO, (APTWM-27)
P.O Box 1382, Delhi—6

**ఋణములు పొందండి**

రు. 500 నుండి రు. 12000 వరకు వ్యక్తిగత పూచీమీద—వివాహము, వ్యాపారము గృహము,కారు,స్కూటర్ వగైరాలకు—60 వాయిదాలలో తీర్చగలిగే చెల్లింపవచ్చు. ఇంగ్లీషు లేక హిందీలో ఉచితప్రాస్పెక్టస్‌కు వ్రాయండి

Kuber Finance (P) Ltd.,
(WPM) Seetla, Amritsar.

**ఏజెంట్లు కావలెను**

సెక్కండ్ తక్కువధరలకు, మన్నికకు, గ్యారంటీ చేసిన రంగులకు, ఆధునిక నమూనాలకు, ఇతర తయారీలకంటె శ్రేష్ఠమైన మా ప్రఖ్యాత సుదేశ్ టెరికాట్ పాంట్లు మరియు షర్టింగులకు కమిషన్ పద్ధతిపై ఏజెంట్లు కావలెను ఉచిత సాంపిల్సుకు వ్రాయండి.

SUDESH TEXTILE MILLS
(M-A-P.) Ludhiana.

# పతివ్రత

అంజనా, గజాన్ని, గట్టి పాశంతో త్రవ్వి, పెకలించబడలేదు! మామూలు జ్ఞాపకాలు కావవి! మధురమైన స్మృతులు!!

ఊహాకల్పనలోని గాథలు కావవి!

యదార్థంగా సంభవమైన జీవితకథ!!

* * *

ఆనాడు హైదరాబాదునుంచి స్వగ్రామం కనుమళ్ల పోతున్నాడు చంద్రం.

మనసును 'ధాలించే' చేసే వయసు!

వయసును వర్ణించే ఊహలు!!

ఊహలకు ప్రతిబింబంలాంటిరూపం!

హైదరాబాదులో పెద్దహోదాలో ఉన్న మామయ్యగారివద్ద ఉంటూ, ఉస్మానియా యూనివర్సిటీలో మొదటి సంవత్సరం 'ఎం ఏ' చదువుతున్నరోజులు.

సంక్రాంతిపండుగ నిమిత్తం శెలవులు వచ్చాయి. ఒకసారి పల్లెల అందం చూడ మనస్సై బయలుదేరాడు

ముందున్న చెట్లను వేగంగా వెనక్కి నెట్టివేస్తూ పరుగెత్తుతూంది ట్రైను! జనవరి చల్లగాలుల జోలలకు నిదుర పట్టింది

ఎప్పుడో మెలకువ వచ్చి కళ్ళు తెరిచే టప్పటికి ఆమె కనిపించింది!

రేపే పున్నమిరేయిని పాలించబోతున్నానే సంతోషంతో కాబోలు వెండిమబ్బుల వెంటపరుగెత్తుతున్న చందమామవైపు ఏదేకంగా చూస్తూంది!!

విద్యుద్దీపపు కాంతిలో మిసమిసలాడుతున్నాయి చెంపలు! కెంపుల్ని ప్రతిఫలింప చేస్తున్నాయి రింగులు!!

చంద్రం చిత్రకారుడు! భావుకతకేమీ కొదువ వుండదా వయసుకు!!

'ఎవరో యీమె! ప్రతిభావంతుడయిన యువ చిత్రకారు డొకడు, మనసులోని మధురోహలకు రూపకల్పనచేయ ప్రయత్నించి, కృతకృత్యుడైతే, అచ్చితం, ఈమె కన్న అందంగా ఉంటుందా?'

—అని ఆమె లావణ్యానికి నిర్వచనం చెప్పుకున్నాడు.

'ఈమె మాట్లాడదేం? ఎలా ఉంటాయో ఆ పెదాలవెంట వచ్చేమాటలు! ప్రక్కన తనవా రెవరూ లేనట్లుంది. అంటే, ఒంటరిగా ప్రయాణం చేస్తుందా? ... ఇక తనే మాట్లాడించాలి. కాని, ఎలా? ఏమని పలకరించాలి?...

ఆలోచించాడు 'సాటి మనిషిని, తోటి ప్రయాణీకురాలిని పరిచయం చేసుకునే పద్ధతి తెలియదు! సిగ్గువేటు. దండగ చదువు! పనికిరాని విజ్ఞానం...' విసుక్కున్నాడు చంద్రం.

కథల్లో, ఎవరితోనూ మాట్లాడకుండా 'మౌనం', 'అలక్ నిరంజన్' కథానాయకుల్ని ఉత్తములుగా సృష్టిస్తారు రచయితలు.

కాని, 'మాటకారితనం' లేకపోవటం 'కలుపుగోలుతనం' తెలియకపోవటం యువకుల పాలిట యెంతబాధాకరమో యిప్పుడు అనుభవమౌతుంది.

వేగిరపాటు, కలవరపాటు, తడబాటు... ఎన్నిపాట్లు పడ్డా, నోటి వెంట ఒక్క మాటయినా రాలేదు. తను దిగవలసిన స్టేషనుమాత్రం వస్తుంది.

'దిగాలి తను. తప్పదు ఇక యీమె కనిపించదు కాబోలు!' ఏదో దిగులు... బాధ!

తీరా శింగరాయకొండ స్టేషన్లో ఆమె కూడా దిగినప్పుడు ఆశ్చర్యపడకుండా ఉండ లేకపోయాడు చంద్రం.

ఏ తూరతీరాల విరిసినదో, ఏ మారు ములలతో పరిమళాలు వెదజల్లవలసిన పారిజాతమో అనుకున్న యీమె, ఈ చిన్న స్టేషనులో దిగటమా!!

టికట్‌కలెక్టర్ కళ్ళు ఎప్పుడో ఆమెను తినేయ మొదలుపెట్టాయి! కాసేపు తను సహనంవహిస్తే, యేకంగా స్నేహం కలుపుకునే కళలే కనిపిస్తున్నాయా దుర్మార్గుని లో. .వాలకాన్నిబట్టి తనతోమాట కలిపేందుకామె సుముఖంగా ఉన్నట్లుకూడా గ్రహించి, ఆమెదిక్కై:

'మీరు ...మీరు...' అంటూ వివాద మాటలకోసం అవస్థపడసాగాడు.

'నేను యిక్కడే దిగానండి! తిక్కుటో కూడా వడ్డాను.'

'ఎలా రెక్కడికి వెళ్లాలి?'

'కనుమళ్ళ!'

'కనుమళ్లా!!! కనుమళ్లలో వారెవరు...'

'వెంకట శేషయ్యగారు మానాన్నగారు'

తమకోసమే వెయిట్ చేస్తున్నట్లు నిల బడ్డ అతనిచేతుల్లో టిక్కెట్టుంచి

వెయిటింగ్‌హాల్లో ఒకబల్లమీద కూర్చున్నారు.

హాలు విశాలంగా ఉంది అన్నితరగతుల వాళ్ళకీ అదే 'వేచియుండు గది!' ప్రయాణీకులో, బిచ్చగాళ్ళో, ముసుగులుతన్ని, ముడుచుకుని పడుకున్నారు అక్కడక్కడ.

చంద్రందగ్గర ఒకసూట్‌కేసూ, ఆమె దగ్గర ఒక హాండ్‌బాగూ—అదే హోల్‌డాల్ అండ్ బాగేజీ! అతనిది అతనూ, ఆమెది ఆమె పట్టగల్గినంతదూరం మోయగలరు. లేతే, వారి తక్షణసమస్యల్లా; 'యిప్పుడేమి చేయాలి?' అనేది. ఆమె వాచీ చూసుకుంది.

'పదుకొండున్నర. ఇప్పుడు బస్సులుండవు కదండీ!'

'ఉండవు.'

'మీా కిక్కడ తెలిసినవాళ్ళెవరైనా ఉన్నారా?' అతనడిగాడు.

'పదేళ్ళతర్వాత మా స్టేషన్లో ఉండటం యిదే మొదటిసారి!'

చాలాసేపు నిశ్శబ్దం.

'ఈ సమయం ప్రయాణానికి శుభప్రదమైందని చెప్పారండీ, ఏశాస్త్రులుగారయినా?'

మౌనం భూషణమే! అన్ని సమయాల్లోనూ కాదుమరి! ఇలాంటి సమయాలలో తోచింది మాట్లాడగల్గటం మౌనంకంటె ఎన్నోరెట్లు శ్రేష్ఠతమం. ఆ ఉద్దేశంతోనే పైమాటలు ఆడాడు చంద్రం.

'ట్రైను సమయానికి వచ్చిఉంటే, సాయంత్రం ఆరులోపలే కనుమళ్ళ చేరి ఉండాల్సిందండీ నేను!'

'ఇప్పుడేం చేద్దామంటారు. నాకు తోచినంతవరకూ రెండేమార్గాలు తెల్లారేవరకూ యిక్కడ తలదాచుకోవడం, లేదా మెల్లగా నడుచుకుంటూ మార్గం పట్టడం...ఇక్కడి పరిస్థితిని చూస్తూనే ఉన్నారుగా.. చలి, గాలి, దోమలూ, నల్లులూ, చీరపోతు...'

'ఆగండి. ఎంతదూరముంటుంది ఊరు. సరిగ్గా చెప్పండి!'

'ఏడుమైళ్ళ లేదు!'

'సరే, నడుచుకుంటూ వెళ్ళిపోతే!!'

'నడుచుకుంటూ పోవడమా...'

'ఏమిటి, అలా అయ్యారు. మీకు రాత్రి భయమా!!'

ఆమె హృదయ వైశాల్యాన్ని మాపి [illegible]వాలో, తన చిన్న [illegible] తెలిసి [illegible] తోచలేదు చంద్రానికి.

'భయాల్లాభయమైతే లేదు. దొంగలూ, పాములూ అంటే కాస్తుంటే...వెన్నెల గనక పర్వాలేదు అదికాదు నా సంకోచం. బహుశా పల్లెటూరి వాతావరణం, మనస్తత్వాలు మీకు తెలిసి ఉండవు. మనిద్దరం యీవేళప్పుడు కలిసిపోతే, ప్రళయం సంభవించినంతగా యిదియిపోతారు. ఇక మీ యిష్టం!'

చంద్రం చూడాలనుకున్న తొంగుతేపి యేర్పడలేదామె ముఖంలో! తేలిగ్గా నవ్వింది.

'నామనసు మంచిది. మీా మనసూ...'

'మంచిదే!'

'పదండి'

'వయసే యింకా మంచిదనిపించుకునే దశకు రాలేదేమో!' అందామనుకుని 'అధిక ప్రసంగం!' అంటుందేమోనని భయపడి, ఆమె ననుసరించాడు.

కనుమళ్ళదొంకన నడుస్తున్నా రిద్దరూ. బాట కిరువైపులా యేపుగా పెరిగిన జొన్నచేలు! చలిని చీల్చుకుంటూ పొగుతున్నగాలికి కదలే ఒగుడాకులధ్వని సన్నగా వినవస్తుంది.

నిశ్శబ్దమైన భయాన్ని ముద్దుకున్న పరిసరాలనూ, అనంతాకాశాన్నీ తెల్లగా కనిపింపజేస్తూ, కనిపించని మంచులో తెలిసీ తెలియని ఆత్మీయతను కురిపిస్తూ చందమామ!

విచిత్రమైన ఆ సమయంలో రెండు [illegible] రెండు హృదయాలూ అంత సన్నిహితంగా చేర్చటంలో సృష్టికర్త ఉద్దేశ్యమేమిటో...!!

ఇప్పుడామె పేరు తెలిసింది చంద్రానికి! చిన్నప్పుడు తనతో కూడి ఆడినవారిలో చిన్ని పావడాల, బుల్లిజాకెట్ల, పిల్లజడల అమ్మాయిల్లో యింతటి సౌందర్యరాశి ఉందని ఊహించగల్గాడా తను! ఆ మహత్తరకార్యం ఒక్క కాలమే చేయగలదు.


'నాయనిమిదవయేట కనుమళ్ళ వదలి పెట్టాము. మా చిన్నాన్నగారి దత్తపుత్రికగా విజయవాడలో ఉంటున్నాను.


స్త్రీకి పరిమితమైనవిద్య యింకా మితమైన స్వేచ్ఛా ఉండాలనేది మా చిన్నాన్నగారి తత్త్వం. స్కూలుఫైనలుతో నాచదువు ఆపివేయాలని చూశారు. నేను పట్టుపట్టడంతో ఊరుకున్నారు బి. యస్. సి. సెకండియర్ చదువుతున్నానిప్పుడు


చదువు పూర్తికాకముందే వేరొక క్రొత్త 'రెవల్యూషన్' లేవదీశారు. వివాహమట! అంతేకాదు ఈ విషయంలో ఆయన తన పట్టుదలను సడలించుకోదలచలేదు ఈరోజు ఉదయమే సంబంధం స్థిరపరచుకుని వచ్చారు

నాకు, ఆయన మొండితనాన్నుంచి బైటపడేందుకు యింతకంటె మార్గం కనిపించలేదు.'


అంటూ తన ప్రస్తుత ప్రయాణపు పూర్వాపరాలు సంగ్రహంగా వివరించింది రాగిణి.





ప్రఖ్యాత కెమిస్టులు మరియు డ్రగ్గిస్టులు అందరివద్ద లభించును.
Advt. Permitted under G.O. MS. No. 1121



ఏజెంట్లు: ది ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్
బకింగ్‌హాం పేట, విజయవాడ—2.

# పతివ్రత

'ఎందుకో, యిలా రావటంద్వారా వీరారు తొందరపడ్డారేమో!' అనిపిస్తుంది నాకు' తన అభిప్రాయం వెల్లడించాడు చంద్రం.

'నాకు యిష్టంకానివని చేయటం చిన్నప్పట్నుంచీ అలవాటు లేదు చంద్రంగారూ! పెంచిన తండ్రిఅయినంత మాత్రాన వ్యక్తి స్వాతంత్ర్యాన్ని అభిరుచుల్ని అణచివేయటమేనా? మానాన్న అయితే యిప్పటికీ నన్నిలా బాధించి ఉండేవారు కాదు.' అని చెప్తూనే 'కెవ్వు'మని అరచి చంద్రాన్ని గట్టిగా పెనవేసుకుని పోయింది.

వారికి ముందుగా రెండుగజాల దూరంలో నడిబాటలో. తెల్లనిదొకటి నల్లనిదొకటి రెండు సర్పాలు పెనవేసుకుని, పొర్లుతున్నాయి!

ఆ దృశ్యం చూచిన చంద్రం గుండెలు కూడా ఝల్లుమన్నాయి.

నాలుగైదుబారలు దూరంగా తొలగి, మళ్లీ బాటను నడకసాగించారు:

'వాటిని పెనబాములంటారు, తెలుసాండీ ఈ ప్రక్కనే ఒక పెద్దపుట్టఉంది. దాన్ని పాముపుట్ట అంటారు. మేము సింగరాయకొండ హైస్కూల్లో చదువుకునే రోజుల్లో, ప్రతిరోజూ యిక్కడ పాము ప్రాకిన జాడలు చూచేవాళ్లం. ఇక్కడ ఎన్నోపాములున్నా, యింతవరకూ యెవరినీ కరిచినట్లూ, చనిపోయినట్లూ వినలేదింతవరకూ.'

సింగరాయకొండ — కనుమళ్ల మధ్య దూరము రెండుమైళ్లే అయినా, రాత్రి వేళల ప్రయాణీకులు జడుసుకునే ప్రదేశాలు మూడున్నాయి.

ఒకటి పాముపుట్ట! రెండవది దేవతల బావి.

పేరుకు దేవతల బావిగాని, అక్కడ దయ్యాలు నివాసముంటాయని ప్రతీతి. గుంపుగా ఉన్న చెట్లమధ్య, పాడుబడి, అగాధంలా కనిపించే బావి! బ్రతుకుపట్ల విరక్తి కల్గిన ఆ గ్రామవాసులు, ఆ బావిలో పడి ప్రాణత్యాగం చేసుకోవటం జరుగుతుండేది. చంద్రానికి తెలిసినంతవరకూ, ఒక కన్నెమాత్రం యిష్టంలేని వివాహానికి నిరసనగా ఆ బావిలోదూకి చనిపోయింది. అప్ప

ట్నుంచీ ఆమె దయ్యమై అక్కడే ఉందని నమ్ముతారు ఎంత ధైర్యస్థులకయినా, అక్కడికి వచ్చేటప్పటికి, ఆ కన్నెరూపం మనసులో మెదలడం గుండెలు వేగంగా కొట్టుకోవడం తప్పదు.

మూడవది జంటమర్రి.

పెద్ద పెద్ద మర్రిచెట్లు రెండు, బాట కిరువైపులా, కౌగలించుకున్నట్లు కలిసి పోయి. చుట్టూ ఊడలుదిగి ఉంటాయి ఆ చెట్లమీద ఒకప్పుడు రాక్షసదంపతు లున్నట్టు గాథలు చెప్పుకోవటం ప్రజలకు కుతూహలం!

ఈ విషయాలన్నీ చంద్రం చెబుతుంటే రాగిణి వింటుంది ఫలితంగా, తనెంతో గుండె నిబ్బరంగలదాననవే నమ్మకమున్న ఆమెలోని బేలత్వం మేలుకుంది అంతేకాదు తనభయాన్ని పోగొట్టేందుకు తన సరసన ఉన్న పురుషుడే ఆధారంగా భావించే స్థితికి దిగజారింది

దేవతలబావి, జంటమర్రుల దగ్గర అతన్ని అనుకున్నంత దగ్గరగావే నడిచింది. వాటిని దాటినతర్వాతకూడా భయఛాయాలు పోలేదామెలో!

చంద్రంలోని ఊహలు వేరువిధంగా పరుగెత్తుతున్నాయి!

'పెనబాముల బంధం' అతని కళ్లలోనే మెదలుతూంది! యౌవనం తీర్చిదిద్దిన ఆమె శరీరపు వంపులు కళ్లముందే కదులు తున్నాయి!!

ఆమె తనను కౌగలించుకున్నప్పుడూ, మృదువైన ఆమెవేళ్లు తనవేళ్లలో చేరి నప్పుడు—అనుభూతమైన స్పర్శ యింకా అతనిని ఊరిస్తూనే ఉంది ఇదివరకు ఎరుగనిదా సుఖం! ఊహకయినా అందనిది!!

.. యీ అవస్థను వీడిచనువుగా ఆమెలో కలిసిపోవాలనిపిస్తుంది!

మళ్లీ ఒక్కసారి తనను పెనవేసుకుంటే బాగుణు ..

ఇక రెండేరెండు ఫర్లాంగులు నడిస్తే ఊరు చేరుకుంటారు. ఈలోపల్నే...

'ఏదో మధురానుభూతితో చలించే ఆ పెదవుల్నిచూడాలి! బరువుగా మూతలు పడే ఆ కనురెప్పలలో మత్తును చూడాలి. చూడాలి!!' అనే తలుపు కలుగగానే నిగ్రహంతో మంతనాలాడుతున్న మనస్సాక్షి, అతడిలో మేలుకున్న రాక్షసుడిచేత అణచి పెట్టబడింది!

రాగిణీదేవీ!'

'ఊ! '

'దీనిని కలువల దొరువని పిలుస్తారు!'

అక్కడ చుట్టూయిసుకప్రదేశం బాట ప్రక్కన చిన్నదొరువు, నీటిలో తేలుతూ రెండు మూడు కలువలు కలువల ప్రక్కన చందమామ ప్రతిబింబం!

'చాలాబాగుందిగదూ యీ ప్రదేశం! కాసేపు కూర్చోవాలనిపించటం లేదూ?'

'ఈచలిలోనా!! ఇసుకగూడ తడిగానే ఉన్నట్టుంది.'

ఆమె కూర్చునేందుకు యిష్టపడ్డం లేదు త్వరగా ఊరుచేరడం ఆమె లక్ష్యంగా ఉందనుకున్నాడు.

'రాగిణీదేవీ! మీకిప్పుడు భయం కలగటంలేదా?'

'పాముపుట్ట, దయ్యాలబావి, రాక్షసుల మర్రి దాటాంగా! అదిగో ఊరుకూడా కని పిస్తుంది!'

'అయినా, యిది యేకాంత ప్రదేశం. ఒక్కరే ఉన్నారు'

'అదేమిటి! మీరూ ఉన్నారుగా!!'

'అదే నేను చెప్పేదీను. నన్ను చూస్తుంటే మీకు భయం కల్గటంలేదా?'

రాగిణి నవ్వింది! పకపక, నిర్లక్ష్యంగా నవ్వింది!

'భయంకరంగా ఉండేవాళ్లని మాస్తేనే నాకు భయం కలుగదు!'

'ఈమె నా పురుషత్వాన్ని లక్ష్యం చేయటం లేదన్నమాట!' అనే ఉద్దేశ్యం అప్పుడతనిలో కలగడం విడ్డూరమే! ఆ సమయంలో చంద్రం కళ్లల్లోకి చూసి ఉంటే రాగిణి ఆ జవాబుచెప్పి ఉండేది కాదు అంత చిలిపిగా ఆమెచెప్పి ఉండకపోతే అతని చొరవకంత అవకాశముండేది కాదేమో!

'రాగిణదేవీ, మీ శరీరం కావాలి!'

ఇంతవరకూ యే యువకుడూ యే యువతినీ అడిగి ఉండవి, యే ప్రియుడూ యే ప్రేయసిని అడుగరాని కోరిక అది!


సుషుప్తావస్థలోనున్న నిస్తబ్ధతకు జాగృతి కల్గింది!

ఒదిగిఉన్న గాలి హఠాత్తుయిన విసురుకు, ఆ పరిసరాలలోఉన్న జావ్విచెట్ల కొమ్మలు విసుక్కున్నాయి!!

తనలో; పవిత్రమూ, నిర్మలమూ, అమూల్యమూ అయిన ఏదో విలువ ఉందనీ, దాన్ని అపహరించే సమయంకోసం వేచే పురుషశక్తి అతనిలో ఉందనే అవగాహన కలిగేముందుగానే—

అనుభవంలేని ఆనందపు లోతులు చూచేందుకై ఆరాటపడే తుది భావపు ప్రభావంతో కంపిస్తున్న అతని గట్టి గుప్పెట్లలో, మృదువైన ఆమె భుజాలు యిమిడిపోయాయి!

'ఏమిటి, మీరు నిజంగానే ' మంచి తనం, సంస్కారం, సాధుత్వాన్నే ఊహించిన, చూచిన ఆమె, అతనిలోని ఆ వితండమైన మార్పును నమ్మలేకపోతూంది యింకా!



# పతివ్రత

'నిజం రాగిణీదేవీ! తెల్లని తలి. కోరికలు రేపే గాలివిసురు. లోకం నందన వనంలా అనిపించటంలేదూ? యిలాంటి సమయం నా జీవితంలోనేకాదు, నీ జీవితంలోకూడా రాదు. ఈకోరిక తీరితే, యే క్షణంలోనయినా చావుకు సిద్ధంగా ఉండవచ్చు!'

మృదువైన కవిత్వం చెబుతూనే, పశుత్వం ప్రయోగిస్తున్నాడు చంద్రం. ఆ కన్నె హృదయం గజగజ వణికింది! ఆమె పెద్దపెద్దకళ్ళు యింకా విశాలాలై అతని కళ్ళలోనికి చొచ్చుకుని పోతున్నాయి! తడబడుతున్న పాదాలు యిసుకలో గుచ్చుకుని పోతున్నాయి!!

కళ్ళలోని ప్రార్థనను అర్థం చేసుకోలేని అతని పశుత్వానికి రెండుచేతులెత్తి నమస్కరించింది!

'నేనీనాటివరకూ యెవర్నీ యిలా వేడుకోలేదు. నేనొక పురుషునికి భార్య కావలసిన స్త్రీని. నన్ను వదులు, దయచేసి...'

'ఇప్పుడు నిన్ను వదలి నేను మనిషిగా జీవించలేను. ఇదే మీ ప్రాణాపాయాన్ని మించిన తప్పుగాదు రాగిణీదేవీ!'

నవవికసితసుమం, అనాఘ్రాతపుష్పం, అతని కాళ్ళక్రింద నలిగిపోయింది! తేనెను ఆఘ్రాణించిన భ్రమరం విశ్రమించింది!

* * *

ఊళ్ళోకి పోయేందుకు వెరచిన నేరస్థుడు అక్కణ్ణించే వెనుదిరిగాడు. మతి స్థిమితం కోల్పోయి వారంరోజు లెక్కడో తిరిగాడు.

ఏమి జరిగినా జరగనీ అనే తెగువతో ఎనిమిదవనాడు కనుమళ్ల వెళ్లాడు. తనూహించినదేమీ జరగలేదు.

వెంకట శేషయ్యగారింటివద్ద రాగిణీదేవిని చూశాడు దూరాన్నుంచి. వదనంలో నైర్మల్యం! విశిష్టమైన మూర్తిమత్వం!!

తనతప్పిదానికి ప్రాయశ్చిత్తంగా, ఆమెను వివాహం చేసుకోవాలనుకున్నాడు. పెద్దల ద్వారా యెంతగానో ప్రయత్నించాడు.

ఆమె అభిమానవతి! మనస్సాక్షికి భిన్నమైన నిర్ణయాలకు లొంగే అలవాటు లేదు. తనలాంటి నమ్మకద్రోహిని, నీచ మానవుణ్ణి, రాగిణివంటి ఉత్తమస్త్రీ క్షమించగలదా? జీవితాంతం సహవాసం చేయగలదా?

ఆనాటి ఆమె తిరస్కారప్రభావం అతని భావి జీవితంపై గుణవిధమైనదెబ్బ తీసిందో అతని వ్యక్తిత్వాన్ని యేయే సంఘర్షణలకు గురిచేసిందో అతనికే తెలియదు!!

'ఏమయిందండీ, యిలా అయ్యారేం?' అంటూ నాభుజం పట్టుకుని కదుపుతున్నాడామె భర్త.

గత స్మృతులను నెమరువేసుకుంటూ పరిసరాల్నే విస్మరించిన నా ఏకాగ్రత చెదిరిపోయింది.

ఇప్పుడు; వారెవరో గ్రహించిన తరువాత; వారిముందు కూర్చోలేను. ఆయన ఆప్యాయతను భరించలేను. లేచివెళ్లిపోవాలి! కాని...పోయే ముందొక్కసారి రాగిణీదేవిని చూడాలి...

నావైపే చూస్తూ ఉంటుంది; ఆ చూపులు నన్ను క్షమిస్తున్నాయో! శపిస్తున్నాయో తెలుసుకోవాలి...

అతి ప్రయత్నంమీద తలెత్తాను. పెద్ద పెద్ద కళ్ళు! తీక్ష్ణమైన చూపులు... ఆ తీక్ష్ణతకు నన్ను కాల్చివేయగల శక్తి ఉంది!!

అప్పుడే ఏదో స్టేషన్లో ఆగింది ట్రైను దిగాను. అది ఒంగోలుస్టేషను.

రాగిణీదేవి చూపులలో ఎంతటి మలినాన్నయినా కడిగివేయగల నైర్మల్యముంది. సందేహంలేదు! కాని...నాకోసం యే కొంచెమైనా క్షమాభావముందా?...

ఆమె 'పతివ్రత' చదివిన తర్వాత నా సందేహం తీరింది.

చంద్రం అనే యీ పశువును మర్చిపోలేదు రాగిణిదేవి! జీవితంలో మర్చిపోలేదు కూడా!! అయితే ఆ స్మృతి నీచమైందికాదు. అమాయకుడైన తన బిడ్డను మర్చిపోలేనట్లే నన్నూ మర్చిపోలేదు.

ఆమెస్త్రీ! ఆమె పతివ్రత!!

ఆభర్త ముఖంలోని తృప్తి అందుకు నిదర్శనం! ఆమె రచనలోని ప్రతిభావంలోనూ ఉందామె శీలసంపద!!

కాబట్టే నన్నెప్పుడో క్షమించగల్గింది. ఈ అవగాహనతో నా మనసు కుదుటపడింది. ఎంతో కాలంనుంచి ఎరుగని నవ్యశాంతి అనుభూతమైంది.

'నాకదిచాలు! ఇక జీవితంలో పొరపాటున అయినా ఆమెకు కనిపించరాదు.' అని నిర్ణయించుకున్నాను.

ఆమెలోని పతివ్రతాశక్తి, బహుశా నన్నిలాంటి బాధాకరమయిన నిర్ణయాలపాలు చేస్తుందేమో అజ్ఞాతంగా! ●

